


**సిగ్నల్ లేక... బిల్లులు రాక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవస్థలు**

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
మంగళవారం | 05 మే , 2026 | పేజీలు : 08



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత

### రైతుల ఆందోళన
### రోజుల తరబడి నిల్వలోనే ధాన్యం

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత తీవ్రంగా ప్రభావం చూపుతోంది. రైతులు తెచ్చిన ధాన్యం రోజులు గడిచినా కొనుగోలు కాకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఏసీఎస్ ఇన్‌చార్జి సెక్రటరీ నితీష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు సుమారు 1000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారు. అయితే గత నాలుగు రోజులుగా లారీలు అందుబాటులో లేకపోవడంతో కొనుగోలు ప్రక్రియ నిలిచిపోయిందని చెప్పారు. రోజుకు కనీసం రెండు లారీలు అందితే పది రోజుల్లో నిల్వలో ఉన్న ధాన్యం పూర్తిగా తరలించవచ్చని పేర్కొన్నారు. ఇక ఐకేపీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహిస్తున్న కొనుగోలు కేందర్రంలో ఇప్పటివరకు 3692 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయగా, ఇంకా సుమారు 13,000 క్వింటాళ్లు మార్కెట్‌లో నిల్వలో ఉన్నట్లు వెలుగు సీసీ వెంకటరమణ తెలిపారు. ఈకేంద్రంలో లోడైన నాలుగు లారీలు మిల్లర్ల వద్దకు వెళ్లిన తరువాత తిరిగి రావడానికి నాలుగు రోజుల సమయం పడుతోందని ఆయన వెల్లడించారు. అయితే హాక పెద్దాపురం కొనుగోలు కేంద్రంలో పరిస్థితి భిన్నంగా ఉంది. అక్కడ ఇప్పటివరకు సుమారు 200 లారీల ద్వారా ధాన్యం తరలింపు పూర్తయిందని ఇన్‌చార్జి డాక్టర్ గాలింక విజయ్ కుమార్ తెలిపారు. తమ కేంద్రంలో లారీలుగానీ, బస్తాలు గానీ కొరత లేదని స్పష్టం చేశారు. మరోవైపు, కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తీవ్ర లారీల కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి 20 రోజులు గడిచినా కొనుగోలు జరగకపోవడంతో నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి లారీల కొరతను నివారించి, కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులు

తరువాయి 2లో...



# ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ :** పాలనలో వేగం, పారదర్శకత, బాధ్యత పెంపొందించడంతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి ప్రజలకు సజావుగా అందేందుకు ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు. ప్రజావాణి ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని ఆదేశించారు. డివిజన్ స్థాయిలోనూ ప్రజావాణిసోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ సోమవారం నుంచి నల్గొండ, దేవరకొండ,చండూరు, మిర్యాలగూడ డివిజన్లలోనూ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు.30 రోజుల్లో పరిష్కారం తప్పనిసరి ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆలస్యమైతే 30 రోజుల్లో తప్పనిసరిగా పరిష్కారం చూపాలని సూచించారు. పరిష్కరించిన ఫిర్యాదుల విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయాలని, అన్ని ఫిర్యాదులను ఆన్‌లైన్ చేయడంతో పాటు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. పరిష్కారం సాధ్యం కాని ఫిర్యాదుల విషయాన్ని సంబంధిత శాఖ అధికారి ఫిర్యాదుదారుకు స్పష్టంగా తెలియజేయాలని, జిల్లా స్థాయికి

తరువాయి 2లో...




# అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు సహకరించాలి

### ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



# అకాల వర్షాలు... అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రానున్న 4 రోజుల్లో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ సూచనలతో జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద క్షేత్రస్థాయిలో యంత్రాంగం అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రామ పంచాయితీ కార్యదర్శులు, మండల వ్యవసాయ అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడిఓలు వచ్చే 4 రోజుల పాటు కేంద్రాలలో ధాన్యం తడవకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి రోజు రెండు ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలను చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలు ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలలోని ధాన్యాన్ని ముందస్తుగా తరలించాలని సూచించారు. తప్పనిసరి పరిస్థితుల ప్రభావంతో వర్షంతో ధాన్యం తడిస్తే తడిచిన ధాన్యాన్ని తక్షణమే బాయిల్డ్ మిల్లుకు తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సూర్యాపేట డివిజన్‌తోపాటు కొంత మునగాల, కోదాడ ప్రాంతాలలో అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున రైతులను అప్రమత్తం చేయాలని సూచించారు. అకాల వర్షాల కారణంగా రైతులను, కొనుగోలు కేంద్రాల సిబ్బందిని అప్రమత్తం చేయాలి, కొనుగోలు కేంద్రాలలో

తరువాయి 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరత

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్ చేస్తున్నారు.

**25 రోజులుగా కల్లాల్లోనే ధాన్యం రైతుల ఆవేదన**

మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో లారీల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నం

**మమ్మల్ని పట్టించుకోవడం లేదు: పల్ల పర్వత్ రెడ్డి**



మా ధాన్యం కొనుగోలు కేంద్రంలో పోసి 20 రోజులు అవుతోంది. అధికారులు మాత్రం మమ్మల్ని పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా స్పందించి లారీలను పంపించాలి అని నాంపల్లి రైతు పల్ల పర్వత్ రెడ్డి చెప్పుకోచారు. అధికారులు వెంటనే స్పందించి లారీల కొరత తీర్చాలని రైతులు కోరుతున్నారు.

**బస్తాలు ఇచ్చింది లేదు, లారీలకు ఎత్తేది లేదు :పచ్చిపాల మల్లయ్య**



వరిదాన్య కేంద్రానికి వడ్డు తెచ్చి 25 రోజులు అవుతున్నది. రెండుసార్లు మ్యచర్ వచ్చి పోయింది. ఇప్పటివరకు బస్తాలు ఇచ్చింది లేదు, లారీలకు ఎత్తేది లేదు అలాగే అధికారులు వచ్చేది లేదు.గత 25 రోజుల క్రితం రెండుసార్లు తేమ కొలిచి వెళ్లారు కాని ఇప్పటి వరకు కొనుగోలు జరగలేదు అని రైతు పచ్చిపాల మల్లయ్య అన్నారు.

# ఫిర్యాదుల పరిష్కారంపై దృష్టి పెట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

పంపించాలని చెప్పారు. ఫిర్యాదుల వివరాలుఈ సోమవారం జిల్లా ప్రజావాణికి రెవెన్యూ శాఖకు 52,ఇతర శాఖలకు 58 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లోనూ ఫిర్యాదులు సమర్పించవచ్చని, జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లా స్థాయి ప్రజావాణిలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీవో శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సత్వరమే చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు సత్వరమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వద్ద నుండి ఆయన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ రాష్ట్రస్థాయి గ్రీవిన్సీలకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తూ ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన మొత్తం 105 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సిఈఓ శిరీష, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్ఓ పి. వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, నరసింహారావు, దయానంద రాణి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సిగ్నల్ లేక... బిల్లులు రాక ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల అవస్థలు

**ప్రజాపక్షం/డిండి:** నల్గొండ జిల్లా డిండి మండలంలోని ఉమ్మడి వీరబోయినపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రూపులతండాలో ఇందిరమ్మ ఇండ్ల బాధితుల బిల్లుల సమస్య రోజుకో గండం దిన దిన సమస్యగా మారింది. సెల్‌ఫోన్ సిగ్నల్ లేకపోవడంతో ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులు బిల్లుల కోసం అవస్థలు పడుతున్నారు. ఎప్పటి నుండో సెల్ ఫోన్ టవర్ లేక సిగ్నల్ సమస్య ఉండడంతో సిగ్నల్ లేక ఇందిరమ్మ ఇండ్లకు ఫోటో క్యాప్చర్ చేయలేని పరిస్థితులు ఉండడంతో లబ్దిదారులు మొదటి దఫాలో ఇండ్లు వచ్చిన వారు పనులు మొదలు పెట్టి బెస్మెంట్ వేసి పిల్లర్లు నిర్మాణం చేసినప్పటికి సిగ్నల్ సమస్యల కారణంగా సదరు ఇంటి లబ్దిదారుల ఫోటో వివరాలు క్యాప్చర్ చేయలేకపోవడంతో స్వంత డబ్బులతో నిర్మాణం చేసుకొని బిల్లుల కోసం ఎదురు చూస్తున్న లబ్దిదారులకు సిగ్నల్ సమస్యతో ఎటుతోచని స్థితిలో ఉన్నారు. సంబంధిత అధికారులను లబ్దిదారులు ఏకరువు పెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. సిగ్నల్ సమస్య వల్ల తాము ఏమి చేయలేని పరిస్థితి ఉందని బదులివ్వడంతో తాము ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని లబ్దిదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రత్యామ్నయ విధానాల ద్వారా తమ ఇందిరమ్మ ఇంటి బిల్లులు చెల్లించాలని ఉన్నతాధికారులను కోరుతున్నారు.

**సమస్య పరిష్కరించి బిల్లులు చెల్లించాలి : లబ్దిదారులు కరిష్మా**

మాకు ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతలో రావడంతో స్వంత డబ్బులతో ఇంటి నిర్మాణం బెస్మెంట్, పిల్లర్లు వేసుకున్నామని ఇప్పటివరకు బెస్మెంట్ బిల్లు రాలేదని బెస్మెంట్ పిల్లర్ల స్థాయిలోనే సిగ్నల్ సమస్య వల్ల బిల్లులు రాకపోవడంతో ఇంటి నిర్మాణానికి ఇంకా ఎలాంటి సమస్య ఎదుర్కొవాల్సి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సెల్ ఫోన్ సిగ్నల్‌తో సంబంధం లేకుండా ఇందిరమ్మ బిల్లు చెల్లించాలని కోరారు.

**ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్యాం : ఎంపిడివో వెంకన్న**

వాస్తవానికి సిగ్నల్ సమస్య కారణంగానే బిల్లులు చేయలేని పరిస్థితి నెలకొందని సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్యామని త్వరలోనే బిల్లులు అందేలా చూస్తామని తెలిపారు.

# అకాల వర్షాలు... అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని, ధాన్యం తూకం అయినా వెంటనే మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలని మిల్లులకు వెళ్ళిన లారీలు అన్‌లోడింగ్ పూర్తి చేసుకొని అయిన వెంటనే మిల్లులకు తరలించేందుకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచాలన్నారు. మిల్లుకు వెళ్లిన లారీ వెంటనే లోడింగ్ పూర్తి చేసుకొని తిరిగొచ్చే బాధ్యత అధికారులదని స్పష్టం చేశారు. రోజుకు 15వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ చేస్తేనే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ సజావుగా సాగుతుందని అందుకు మిల్లర్లు సహకరించాలని కోరారు. ట్యాబ్ ఎంట్రీలు రైతులకు సకాలంలో ధాన్యం డబ్బులు చెల్లించేందుకు స్పీడప్ చేయాలని, ట్యాబ్ ఎంట్రీ వేగంగా చేయడంతోనే ఒక్కరోజులోనై రైతుల ఖాతాలో రూ.44కోట్ల నగదు జమ చేయడం జరిగిందన్నారు. వచ్చే బుధవారం వరకు జిల్లాలో రూ.300 కోట్ల పేమెంట్స్ సంబంధించిన ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసి ధాన్యం డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని ఆదేశించారు. అదనంగా లారీలను కేటాయించి ధాన్యం తరలింపు వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఈఓ శిరీష, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్‌శర్మ, జిల్లా సహకార అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా మేనేజర్ సివిల్ సప్లై శ్రీధర్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు సహకరించాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాల అమలులో అధికారులు సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలకు సహకరించాలనీ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. పోచంపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఆర్ డబ్ల్యు ఎస్, విద్యుత్ శాఖ అధికారులతో అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఆవరణలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు నమూనా గృహాన్ని ప్రారంభించారు. అధికారుల నుండి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుని సత్వర పరిష్కారాల మార్గాలకు దిశా నిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నమూనా గృహం ద్వారా ఇళ్ల నిర్మాణంపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కలుగుతుందని, నాణ్యమైన గృహ నిర్మాణ విధానాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని అర్హులైన ప్రతి కుటుంబం సొంత ఇంటిని నిర్మించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు తీసుకోవలసిన చర్యలను రైస్ మిల్లర్లతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నరసింహా రెడ్డి మాజీ జెడ్పిటిసి కోట మల్లారెడ్డి సీనియర్ నాయకులు ఫకీరు మల్లారెడ్డి గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఐలయ్య... నోరు అదుపులో పెట్టుకో...

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రావు విమర్శించే స్థాయి నీకు లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గొంగిడి మహేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం భువనగిరిలోని టీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. హరీష్ రావుకు మెదడు మోకాళ్ళకు వచ్చిందని వ్యాఖ్యానించడం సరికాదన్నారు. పెద్ద స్థాయి నాయకులను విమర్శిస్తే మంత్రి పదవి వస్తుందని అనుకోవడం నీ భ్రమ వారు అన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి మెప్పుకోసం నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. హరీష్ రావుకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నియోజకవర్గంలో అక్రమాలను బయటపెడతామన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పట్టణ మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవి కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు జనగాం పాండు, యాదగిరిగుట్ట మండల మాజీ అధ్యక్షులు కర్రి వెంకటయ్య, భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, నాయకులు లక్ష్మీ నారాయణ గౌడ్, కేశవపట్నం రమేష్, శాగంటి నరసింహ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# న్యాయం అందేలా చూడాలి

## జిల్లా ఎస్పి కె.నరసింహ

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా వారి సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని జిల్లా ఎస్పి కె. నరసింహ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్‌డే సందర్భంగా ఆయన బాధితుల నుండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత అధికారులకు ఫోన్‌లో పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీసు శాఖ ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఫిర్యాదును పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

అకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి

# పంట... వర్షంతో తడవకుండా జాగ్రత్తలు పాటించాలి



## సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నర్సింహ

**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** ఆకాల వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షంతో తడవకుండా జాగ్రత్తలు పాటించాలని సూర్యాపేట జిల్లా ఎస్పి కె.నర్సిం హ అన్నారు. సోమవారం సూర్యాపేట రూరల్ పరిధిలోని గ్రామంలో వరి ధాన్యం ఆరబోసిన రైతులను ఎస్పి కె.నర్సింహ పలకరించి మాట్లాడారు. పంట విధానం, ధాన్యం ఎంపికపై అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ఎండల తీవ్రతతో ఉరుములు, మెరుపులు, గాలి దూమారంతో ఆకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ధాన్యం అరబోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతులు పండించిన ధాన్యంను వర్షంలో తడవకుండా జాగ్రత్తలు పాటించి పట్టాలు, టార్పలిన్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వర్షంలో తడిసే ధాన్యం నాణ్యత తగ్గక ముందే ధాన్యాన్ని సకాలంలో మార్కెట్లకు ఐకెపి కేంద్రాలకు తరలించుకుని ప్రభుత్వం అందించే ధరను పొందాలని కోరారు. ధాన్యం అరబోసే క్రమంలో రోడ్లపై అరబోయవద్దని రోడ్లపై అరబోయడం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. రైతులు నకిలీ విత్తనాల నుండి అప్రమత్తంగా ఉండాలని, వ్యవసాయ సీజన్, విత్తన సీజన్ ప్రారంభ దశలో దళారులు గ్రామాల్లోకి వచ్చి రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టే దళారులు ఉంటారని వారిని ఎవరు నమ్మకూడదని అన్నారు. నకిలీ విత్తనాలకు సంబంధించిన సమాచారం స్థానిక పోలీసులకు, డయల్ 100కు, సూర్యాపేట జిల్లా కంట్రోల్ రూమ్ 87126 86057కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# కూలీలను పెంచడానికి ప్లానింగ్



**ప్రజాపక్షం/రామన్నపేట :** సోమవారం రామన్నపేట మండలంలో ఎంజిఎన్ ఆర్ఈజిఎస్ అంశాల మీద రివ్యూ మీటింగ్ నిర్వహించబడినది. అన్ని గ్రామాలలో కనీసం 100 మందికి తగ్గకుండా కూలీలను పెంచడం కోసం ప్లానింగ్ చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాములు రివ్యూ చేయడం జరిగింది. ఈ సమావేశంలో వివిధ గ్రామాల గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఈజిఎస్ మండల స్టాఫ్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 9 9 రోజుల కార్యక్రమం రైతు వారోత్సవములో భాగంగా, సోమవారం అడ్డగూడూరు మండలంలోని రైతు వేదికలలో (అడ్డగూడూరు, గట్టు సింగారం చౌల్ల రామారం) వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి పాలన కార్యక్రమం నిర్వహించారు. రైతు వారోత్సవములో మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా నేల ఆరోగ్య పరిరక్షణ, మట్టి పరీక్ష దాని ప్రాముఖ్యత, మట్టి నమూనా సేకరణ, సమతుల్య ఎరువుల యాజమాన్యం మరియు వరిలో సన్నరకాలు, ప్రకృతి వ్యవసాయం మొదలగు అంశాల గూర్చి రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి పి పాండురంగ చారి, వ్యవసాయ విస్తరణ అధికారులు జి దయాకర్ , కె నవనీత ఎస్ అక్షర రైతులు పాల్గొన్నారు.

## బెంగాల్ తరహాలో తెలంగాణలో కూడా బిజెపి వస్తుంది



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పశ్చిమబెంగాల్ తరహాలోనే తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి ప్రభుత్వం వస్తుందని బిజెపి పట్టణ అధ్యక్షులు కొండా హరిష్‌గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవలే ఐదు రాష్ట్రాల్లో జరిగినటువంటి ఎన్నికల్లో సోమవారం వెలువబడిన ఫలితాలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడం పట్ల పట్టణ అధ్యక్షులు కొండా హరిష్‌గౌడ్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌లో మిఠాయిలు పంపిణీ చేసుకుని విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిడమర్తి చంద్రయ్య, సోమగాని ప్రదీప్‌గౌడ్, గుండా గోపి, సతి బల్వంత్ సింగ్, రాళ్లబండి రామారావు పాల్గొన్నారు.

## ఆధునిక వ్యవసాయంపై రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/నడిగూడెం:** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని రత్నవరం గ్రామంలోని రైతువేదిక సోమవారం రైతు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు, సమతుల్యమైన ఎరువుల యాజమాన్యం, సన్నధాన్యం సాగు రకాలపై వివరించారు. నానో యూరియా వాడకము, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే రత్నవరం, దిగుబడుల కోసం కాకుండా భూసారం కాపాడుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పల్లి సంజీవరెడ్డి, పొలంపల్లి వెంకటేశ్వర్లు, కొణతం శ్రీనివాసరెడ్డి, కన్నెబోయిన హరినారాయణ పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం :**మండలంలోని మహమ్మదాబాద్ గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కూలీలకు గ్రామ సర్పంచ్ ముత్యాల అంజయ్య ఓఆర్ఎస్ (ఓఆర్ఎస్) ప్యాకెట్లను పంపిణీ చేశారు. పెరుగుతున్న ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలు డీహైడ్రేషన్ కు గురికాకుండా ఉండేందుకు పంపిణీ చేసినట్లు సర్పంచ్ తెలిపారు. వేసవి కాలంలో శరీరంలో నీటిలోకం ఏర్పడకుండా ఉండేందుకు నీరు తాగడం ఓఆర్ఎస్ వినియోగించడం అవసరమని సూచించారు. కూలీలు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ నిర్వహించాలని అన్నారు. కార్యక్రమంలో ఏపీవో ప్రశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం వైఫల్యం

ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్



**ప్రజాపక్షం/భువనగిరి :** రైతులు పండించిన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయడం ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏ.ఐ.కె.యం.ఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా బేజాడి కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఐకేపీ, పిఏసిఎస్, స్వచ్ఛంద సంస్థలు కేంద్రాలలో ప్రభుత్వ వైఫల్యం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు రోజుల తరబడి నిరీక్షణ చేస్తున్నారని అన్నారు. 45 డిగ్రీల ఎర్రటి ఎండలో అవస్థలు పడుతున్నారని తెలిపారు. లారీల కొరత మూలంగా అన్ని వడ్ల కొనుగోలు సెంటర్ల వద్ద 100 నుండి 1000 బస్తాల వరకు బస్తాలు నిల్వ ఉండడం జరిగింది. ధాన్యం కొనుగోలు ఆగిపోయిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా మంత్రి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై అధికార యంత్రాంగం స్పందించి కొనుగోలును వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. అన్ని కొనుగోలు కేంద్రాల వద్ద బస్తాకు రెండు నుండి నాలుగు కేజీల తరుగు తీస్తున్నారని, రైతుల వద్ద బస్తకు రెండు లేదా నాలుగు రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ దోపిడీని అరికట్టాలని తెలిపారు. ఐకేపీ, పిఏసిఎస్, స్వచ్ఛంద సంస్థ సెంటర్స్ ల్లో కనీసం సౌకర్యాలు లేవని టెంట్, మంచినీళ్లు, మెడికల్ కిట్ తదితర వసతులుండాలని అన్నారు. అకాల వర్షాలకు తడవకుండా టార్పిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం కష్టపడి అప్పులపాలై పంట పండిస్తున్నాడని, కనీస మద్దతు ధర లేక వ్యవసాయానికి దూరం అవుతున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని సంక్షేభంలోకి నెట్టే మోడీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగం ఉద్యమించాలని అన్నారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజావాణి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ డివిజన్‌లోని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని హుజూర్‌నగర్ ఆర్డీవో శ్రీనివాసులు తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్ తహసిల్దార్ కార్యాలయంలో డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజావాణిలో అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, వర్షం కారణంగా కొబ్బరి చెట్లు విరిగి, విద్యుత్ స్తంభంపై పడటంతో కరెంట్ స్తంభం విరిగి కూలిపోవడంతో ఏర్పడిన విద్యుత్ సమస్య కారణంగా తహసిల్దార్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే ను నిర్వహించినట్లు తెలిపారు. ఎప్పటిలాగే ప్రతి సోమవారం జరిగే గ్రీవెన్స్‌డేను ఆర్డీవో కార్యాలయంలోనే నిర్వహించడం జరుగుతుందని,



ప్రతి సోమవారం ఉదయం 1030 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించనున్నట్లు ఆర్డీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, విద్యుత్ శాఖ డిఈ వెంకటకృష్ణయ్య, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు సాయిల్ హెల్త్ కార్డుల పంపిణీ

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి, శ్రీనివాసపురం, బూరుగడ్డ గ్రామాలలోని రైతు వేదికలలో రైతు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారులు స్వర్ణ, ఏఇవో ముస్తాఫా, సుకుమార్, శ్రీనివాసరెడ్డి లు భూసార పరీక్ష విధానము, ఎరువుల సమతుల్యత, నానో ఎరువుల వాడకంపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ రైతులకు పంటల వారిగా ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తూ నీటి నిర్వహణ, పంటల మార్పిడి, పచ్చిరొట్ట పంటల ప్రాధాన్యతపై వివరించారు. అలాగే సమయానుకూలంగా పంటల పరిశీలన చేయడం ద్వారా తెగుళ్ళ, పురుగులను ప్రారంభ దశలోనే గుర్తించి నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా రైతులు తమ పొలాల్లో



భూసార పరీక్షలు చేయించుకోవాలని, దీని వల్ల పోషకాల లోపాలను గుర్తించి తద్వారా తమ సమగ్ర పోషక యాజమాన్యం పాటించవచ్చని తెలిపారు. ప్రభుత్వం రెవిన్యూ గ్రామానికి ఒక సాయిల్ వాలంటీర్లను నియమించిందని వీరి ద్వారా గ్రామంలోని రైతుల కాపాడుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, సర్పంచులు యరగాని రాధనాగరాజు, మేడి సునిత, రమణ, కట్ట శ్రీనివాసరావు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించారు. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టుపీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేద మంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆది మధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంక



టేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్ఛారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారిని దర్శించుకున్నారు.

## పామాయిల్ దిగుబడిపై హర్షం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని లక్ష్మీ దేవికాల్వ గ్రామంలో ఫామాయిల్ తోట మొదటి దిగుబడి పై రైతు నక్క అబ్బయ్య ఆనందం వ్యక్తం చేశారు. ఆయిల్ ఫామ్ తోట పెట్టి మూడు సంవత్సరాల ఒక్క నెల ఏడు ఎకరాల్లో సాగు చేయగా మూడు టన్నులు దిగుబడి వచ్చింది ఐతే టన్నుకు రూ.23,500 ధర పలికింది. మార్కెట్ సదుపాయం వలిగొండ వరకు పోవాలంటే దూరంగా ఉంది మోత్కూర్‌లో ఏర్పాటు చేయాలని రైతు అబ్బయ్య కోరుతున్నారు.

## గాలివానతో రైతులకు నష్టం

**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** మండలంలోని ఆదివారం సాయంత్రం గాలివానతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు ఎగిరిపోయి ధాన్యం తడిసిపోయింది. కరెంటు స్తంభాలు నేలకు వరిగి కరెంటు అంతరాయం ఏర్పడింది తడిసిన ధాన్యం ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కృష్ణ గోదావరి నీళ్లతో ప్రజల మంచినీటి దాహార్తిని తీర్చాలి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కృష్ణ గోదావరి నీళ్లతో పోచంపల్లి పుర ప్రజల మంచినీటి దాహార్తిని తీర్చాలనీ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ చెర్మన్ తడక వెంకటేశ్వర్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కో అప్షన్ సభ్యుల ఎన్నిక ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో ఆయన పలు సమస్యలను ఎమ్మెల్యే ముందు ఉంచారు. స్పందించిన ఎమ్మెల్యే దాదాపు రూ.200కోట్ల తో జరుగుతున్న వాటర్ పైపులైన్ల పనులను పూర్తి చేసి 6నెలల్లో ఇంటింటికి మంచినీరు అందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి కౌన్సిలర్లు ఆయన వెంట ఉన్నారు.

## శ్రీరంగాపురంలో పౌష్టికాహారంపై అవగాహన



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం అంగన్‌వాడీ కేంద్రం 2, 3వ సెంటర్ ల అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, విజయలక్ష్మి లు గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. సెంటర్లలో పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు టెక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమంను సోమవారం ప్రారంభించారు. వేసవి సెలవుల దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి రేషన్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 6వ వార్డు కౌన్సిలర్ నాగేంద్రమ్మ, సూపర్‌వైజర్ పూజ పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో రైతు వారోత్సవాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** తెలంగాణ నిర్వహిస్తున్న ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికకలో భాగంగా సోమవారం నేరేడుచర్ల మండలంలోని చిల్లేపల్లి, కల్లూరు, నేరేడుచర్ల, దిర్శించర్ల రైతు వేదిక కార్యాలయాల్లో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఇవో అన్వేష్, నిర్మల, పి.సంధ్య, డి.సంధ్య, దిర్శించర్ల స ర్పంచ్ జానులదిన్నె గ్రామ సర్పంచ్, ఉప స ర్పంచ్, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, వార్డు మె ంబర్లు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## సిరిపురంలో టెక్‌హోమ్ రేషన్ పంపిణీ

**ప్రజాపక్షం/నడిగూడెం:** గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బాలమృతం, బియ్యం, పప్పు, నూనె, పాలు, గుడ్లను సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ నేలమర్రి శైలజ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సిరిపురం గ్రామంలోని అంగన్ వాడీ సెంటర్1లో వేసవి సెలవుల నేపథ్యంలో టెక్‌హోమ్ రేషన్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవడం వల్ల చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు పౌష్టికంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ లెవల్ మానిటరింగ్ సపోర్టింగ్ కమిటి చైర్మన్ కొత్తపల్లి రమణ, హెల్పర్ అంబాల ముత్తమ్మ, తల్లులు పాల్గొన్నారు.

## భూసారం తగ్గిపోతుంది

**ప్రజాపక్షం/అర్వపల్లి:** రైతులు రసాయన ఎరువులను ఎక్కువగా వాడడం మూలంగానే భూసారం తగ్గిపోతుందని మండల వ్యవసాయ అధికారి వి. గణేష్ అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామ రైతువేదికలో రైతువారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 4 నుండి 9వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం రైతువారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కా ర్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె. వెంకన్న, ఉ ద్యానవన శాఖ అధికారి రాము, ఏఈఓ శో భారాణి, రైతులు పాల్గొన్నారు.

## రైతులను, ప్రజలను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** కురిసిన ఈదురుగాలులు, వర్షాలకు నష్టపోయిన రైతులను, ప్రజలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్సం పడడంతో నిమ్మకాయలు, మామిడికాయలు భారీగా నేలరాలాయని దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయారని, అదేవిధంగా బలమైన గాలులతో ఇండ్ల పైకప్పుల రేకులు ఎగిరిపోయి, ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా తడిసిపోయిందన్నారు. ప్రకృతి వైపరిత్యాలతో రైతులు, ఇండ్ల యజమానులు ఇబ్బందులు పడ్డారని, వెంటనే ప్రభుత్వం స్పందించి బాధితులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. అకాల వర్షం కారణంగా ధా న్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోయిందని, ధాన్యాన్ని సైతం ప్ర భుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు.

# వర్షాకాలం ముందు పారిశుద్ధ్య పనులు వేగవంతం చేయాలి

### మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగరంలోని అన్ని ప్రధాన,ఉప డ్రైన్లను అత్యవసరంగా డిసిల్టింగ్ చేసి నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ బి.శరత్ చంద్ర ఆదేశించారు.36,37 డివిజన్లలో కమిషనర్ పర్యటన చేశారు. ఆదివారం గాలివానతో చెట్ల కొమ్మలు విరిగిపడటం,ఫ్లక్సీలు కూలిపోవడం,డ్రైన్లు మూసుకుపోవడంతో సోమవారం కమిషనర్ పర్యటించి పారిశుద్ధ్య పరిస్థితిని సమీక్షించారు. రోడ్ స్వీపింగ్, డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త సేకరణ వేగవంతం చేయాలన్నారు. పడిపోయిన చెట్ల కొమ్మలు, ఫ్లక్సీలు తక్షణమే తొలగించి రహదారులు శుభ్రం చేయాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని, డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించాలని శానిటరీ జవాన్లకు ఆదేశించారు. అవసరమైతే గల్ఫర్ యంత్రాలతో బ్లాక్ అయిన డ్రైన్లను క్లియర్ చేయాలని తెలిపారు.కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ జి.శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్.ప్రదీప్ రెడ్డి,శానిటరీ జవాన్లు, వార్డు అధికారులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ సాధారణ సమావేశం




**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2026–27 బడ్జెట్‌లో 32 అంశాలు, 1.54 కోట్లకు కౌన్సిల్, కోఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వార్డుల్లో డ్రైనేజీ, చెత్త బండి, తాగునీరు, కోతులు, కుక్కల బెడద, శానిటైజర్, విద్యుత్, శిధిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంబాలు, మిషన్ భగీరథ నీరు, బోరింగ్ రిపేర్లు, దోమల మందు పిచికారి, తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్ని వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తెలిపిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటి అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మున్సిపాలిటిలో అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖర్చు చేస్తామన్నారు. 32 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులను మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, కోఆప్షన్ సభ్యులు, విద్యుత్, మిషన్ భగీరథ, మున్సిపల్ ఎఈలు, అధికారులు పాల్గొన్నారు.

# మట్టి ఆరోగ్య కార్డుల పంపిణీ



**పజాపక్షం/మిర్యాలగూడ:** మట్టి ఆరోగ్య కార్డులను మిర్యాలగూడ వ్యవసాయ శాఖ అదనపు పూర్తి బాధ్యతల అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఏవో మేకల రుషేంద్రమణి పంపిణి చేశారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మిర్యాలగూడ రైతువేదికలో రైతు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్టి నమూనాల సేకరణపై ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించారు. మట్టి ఆరోగ్య కార్డులను పంపిణి చేశారు. మట్టి ఆరోగ్య కార్డుల ఆధారిత ఎరువుల వాడకాన్ని ఆమె వివరించారు. పచ్చిరొట్ట విత్తనాల ప్రాముఖ్యతపై, ఎరువుల విచక్షణాయుత వినియోగం, సమీకృత పోషక నిర్వహణపై, ఎరువుల వినియోగంలో ఫోర్ ఆర్ సూత్రాలు సరైన మూలం, సరైతన మోతాదు, సరైన సమయం, సరైన పద్దతి పాటించాలన్నారు. కృషి సఖుల ద్వారా సహజ వ్యవసాయ పద్దతులను ప్రోత్సహించాలన్నారు. సిఫారుసు చేయబడిన వరి రకాల సన్నరకాల సాగును ప్రోత్సహించాలన్నారు. నాణ్యమైన విత్తనాలను ఆధీకృత డీలర్ల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు బిల్లులను నిర్వహించాలని, నకిలీ విత్తనాలను నివారించాలరి రైతులకు సలహా ఇచ్చారు. హెచ్‌టీ కాటన్‌పై అవగాహన కల్పించారు. సర్పంచ్‌లు, రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ నసీమా, ఏఈవో రమేష్‌నాయక్, హెచ్‌ఈవో ఎల్లయ్య, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ కోరమండల్ నిఖిల్, రైతులు పాల్గొన్నారు.

# 40 ఏళ్ల తర్వాత కలిసిన బాల్యమిత్రులు



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** హుజూర్‌నగర్ మండలంలోని లింగగిరి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం అపురూప ఘట్టం ఆవిష్కృతమైంది. 1985 86 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా జరిగింది. దాదాపు 40 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలిసిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఉద్వేగానికి లోనయ్యారు. తమతో పాటు చదువుకున్న కొందరు బాల్యమిత్రులు మరణించడంతో తొలుత వారి చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్‌కె జానిమియా, కెఎల్ శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు కార్యక్రమాన్ని నిర్వహించారు. తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువు రాళ్లబండి నర్సింహరాజు మాస్టర్‌ను ఈ సందర్భంగా విద్యార్థులు ఘనంగా సన్మానించి, పూలమాలలువేసి, శాలువాతో మెమోంటోతో ఘనంగా సత్కరించారు. వారి పాదాలకు నమస్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. విద్యార్థులతో తన అనుభవాలను, అనుబంధాన్ని గుర్తు చేసుకుని బావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం విద్యార్థులు తమ క్లాస్‌రూంలో చేసిన అల్లర్లను, ఉపాధ్యాయులతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని కంటనీరు పెట్టారు. అంతకు ముందు తాము చదువుకున్న తరగతి గదులను, పాఠశాల ఆవరణను కలియతిరిగారు. పాత జ్ఞాపకాలను పంచుకున్నారు. మద్యాహ్నం భోజనాలు చేసి, ఆట పాటలతో రోజంతా సందడిగా గడిపారు. అనంతరం గ్రూప్‌ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో పి.మట్టయ్య, పాలూరి సత్యనారాయణ, కుమ్మరికుంట్ల సత్యనారాయణ, కుతుబొద్దీన్, సిహెచ్ లక్ష్మ ణ్‌రావు, వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## బిసిలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** బిసిలు తమ హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం నేరేడుచర్లలో మాట్లాడుతూ మండల కమిషన్ కాలం నుండి నేటి వరకు పాలకులు అనుసరిస్తున్న విధానాలను పరిశీలిస్తే ఆ పార్టీలు, బిసిలను కేవలం ఓటర్లుగా చూస్తున్నారే తప్ప భాగస్వాములుగా చూడటం లేదనన్నారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు బిసిల దశాబ్దాలైన చట్ట సభలలో బిసిల రిజర్వేషన్లు అనే అంశాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని అన్నారు. బిసిలకు దక్కాల్సిన వాటాను కేంద్ర ప్రభుత్వం కావాలనే మరుగున పడేస్తోందన్నారు. ఈ జనగణన ప్రక్రియ విరుద్దమన్నారు. ఆయన వెంట బిసి హక్కుల సాధన స మితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, శీలం రాంబాబు ఉన్నారు.

## 7న కోదాడకు మాజీ మంత్రి తన్నీరు హరిష్‌రావు రాక

### నియోజకవర్గ బిఆర్ఎస్ శ్రేణుల సమావేశానికి హాజరు

**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడలో ఈనెల 7న గునుగుంట్ల అప్పయ్య పంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న బిఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశానికి శాసనసభ పక్ష ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరిష్‌రావు ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు. అనంతరం కోదాడలోని గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్న సమావేశానికి హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి బిఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** అకాల వర్షంతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని రైతు సంఘం మహిళా రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటికల్లులో సోమవారం సిపిఎం,రైతు సంఘం ఆధ్వర్యంలో తాటికల్లు గ్రామంలో వరి ధాన్యం కల్లాలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. ఆదివారం నకిరేకల్ పరిసర గ్రామాల్లో కురిసిన అకాల వర్షానికి ఐకేపీ కేంద్రాల్లో నిల్వ ఉంచిన వరి ధాన్యం తడిసి రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కేంద్రాల్లో సదుపాయాల కొరత ఐకేపీ కేంద్రాల్లో సకాలంలో కాంటా, లారీల సదుపాయం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మిల్లర్లు, దళారుల దోపిడీ పెరిగిందని విమర్శించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, రైతు సంఘం జిల్లా నాయకురాలు గింజల లక్ష్మి, కొండమీది ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పరిధిలోని సుద్దాల గ్రామంలోని రైతుల వేదికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం బ్రహ్మణ పల్లి క్లస్టార్ పరిధిలోని అంబాల, రామారం, బ్రహ్మణపల్లి, సుద్దాల రైతులతో నిర్వహించిన రైతు వారం కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సంపత్‌సూచించారు. రైతులు తమ పంట పొలాలలో భూసార పరీక్షలు చేయించుకోవడం వలన భూసార నాణ్యతతో పాటు భూమిలోని పోటాషియం, పాస్పరస్ స్థాయిలు ఏ మోతాదులో ఉన్నాయే వాటి ప్రకారమే పంటకు అవసరమైన ఎరువులను వాడాలని సూచించారు. ఆయిల్ ఫాం సాగుతో రైతులకు లాభం చేకూరుతు ందని, ఆయిల్ ఫాం పంటతో పాటు అంతర పంటలను కూడా సా గుచేసుకొని లాభాలు పొందాలని తెలిపారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని సూచించారు. అనంతరం సర్పంచ్ మ హోదయ్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు తీసుకొని పంటలను పండించి ఎక్కువ దిగుబడితో పాటు లాభాలను పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మహోదయ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** గ్రామాలలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల తహశీల్దార్ బి. శ్రీకాంత్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రామన్న గూడెం గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్నతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, ఉపసర్పంచ్ నర్సింహ, మీనాక్షి, లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, ముడావత్ తనేష్, స్రవంతి పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తవద్దు

**ప్రజాపక్షం/త్రిపురారం:**మండలంలోనిఅకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని తహసిల్దార్ గాజుల ప్రమీల పరిశీలించారు.సోమవారం చెన్నై పాలెం, రాగడప గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఆమె సందర్శించి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు.మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని రైతులు ధాన్యాన్ని కుప్పల వరద వేచి చూడకుండా ఉదయం వేళలోనే తూకం పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆమె రైతులను కోరారు.కొనుగోలు కేంద్రాల వద్ద టెంటు,చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆమె పేర్కొన్నారు.అవసరం మేరకు సంచులు,తూకం,తేమ యంత్రాలను అందుబాటులో ఉంచి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆమె కోరారు. ఆమె వెంట ఆర్ఐ సైదులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా కె.చంద్రప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/భువనగిరి :**భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా కె.చంద్రప్రకాష్ రెడ్డి సోమవారం భువనగిరిలోని మున్సిపల్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన హైదరాబాద్, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్, నాచారం సర్కిల్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్గా పనిచేశారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/సంస్థాన్‌నారాయణపురం:**పేదింటి కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సాయం కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు తహసిల్దార్ పల్నాటి శ్రీనివాస్ రెడ్డి మండలం లోని సర్పంచ్ లతో కలిసి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద కుటుంబాలకు పెద్ద తోడ్పాటుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి విజయోత్సవ సంబరాలు

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** దేశంలో జరిగిన ఐదు రాష్ట్రాల ఎన్నికలలో బిజెపి పార్టీ పశ్చిమ బెంగాల్‌తో సహా రెండు రాష్ట్రాలలో విజయ దంకా మోగించి చరిత్ర సృష్టించిందని నరేంద్ర మోడీ నాయకత్వానికి తిరుగు లేదని చాటి చెబుతూ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు డబ్బికార్ సాహెష్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం టపాకాయలు పేల్చి సీట్లు పంచుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నం శివకుమార్, చిక్కు కృష్ణ, పెంచి బసవలింగం, చొక్కా రెడ్డి, గొలనుకొండ ప్రభాకర్, సీత మణికంత, బిజెపి ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నెల్లిబండ జాతర

### లింగమంతుడి సన్నిధిలో భక్త పరవశం



**ప్రజాపక్షం/నకిరేకల్:** వందల ఏళ్ల చరిత్ర కలిగిన నెల్లిబండ గుట్ట ఆదివారం రాత్రి భక్తి పారవశ్యంతో కళకళలాడింది.భక్తి విశ్వాసాలకు నిలయంగా, పురాతన ఆనవాళ్లకు ప్రతీకగా నిలిచిన ఈ గుట్టపై లింగమంతుల స్వామి జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.పెద్దగట్టు తర్వాత ప్రాధాన్యం గల ఈ చిన్నగట్టు జాతరకు వేలాదిగా భక్తులు తరలివచ్చారు.ఓ లింగా..ఓ లింగా..శివనామ స్మరణలతో గుట్ట మారుమోగింది.మూడు రోజుల జాతరలో భాగంగా మిద్దె గూడెం గ్రామం నుంచి దేవరపెట్టను డోలు,బేరీలు,భజనలు,నృత్యాలు,శివశక్తుల పూనకాల నడుమ ఊరేగింపుగా గుట్టపైకి తీసుకువచ్చారు.గంపలలో బోనాలు తీసుకొచ్చిన భక్తులు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు.లింగమంతుల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు.రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర కులమతాలకు అతీతంగా ప్రాంతీయ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది.జాతర సందర్భంగా ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్నరాజ్,నకిరేకల్ మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు,టౌన్ సీఐ హరిబాబు,సర్పంచ్ ఆడపు రాఘవులు,ఉపసర్పంచ్ యానాల సరితసంజీవరెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ యానాల యాదగిరిరెడ్డి,సుదర్శన్‌రెడ్డి,లింగాల వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించాలి – ఆర్డీవో



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో జి.వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించగా ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించి మాట్లాడారు. ప్రజల సమస్యలు అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో పరిష్కరించాలన్నారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి పలువురు అధికారులు హాజరు కాకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వచ్చే ప్రజావాణిలో తప్పకుండా హాజరు కావాలన్నారు. అదేవిధంగా మున్సిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డివిజనల్ పరిపాలన అదికారి శ్రీనివాస్‌శర్మ, తహసీల్దార్ పి.శ్రీనివాస్, హౌసింగ్ డీఈఈ శంకర్, వైద్యారోగ్య శాఖ డిప్యూటీ డీఎం హెచ్‌వో దీపా, ఐసీడీఎస్ ఇన్‌చార్జి సీడీపీవో నాగమణి, దామరచర్ల సీడీపీవో చంద్రకళ, ఎంపీడీవో శేషగిరిశర్మ, ఏవో రుషేంద్రమణి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం పాల ఉత్పత్తులను సద్వినియోగం చేసుకోవాలి

### మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ప్రభుత్వ డెయిరీ విజయ పాల ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం పట్టణంలోని ప్రసాద్ ఉడిపి హోటల్ ఎదురుగా రవీందర్ నగర్‌లో ఏర్పాటు చేసిన విజయ తెలంగాణ డెయిరీ మిల్క్ పార్లర్ షాప్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు కల్తీ లేని పాల ఉత్పత్తులను తెలంగాణ విజయ డెయిరీ అందిస్తుందన్నారు. మన్నికగా ఎలాంటి కల్తీ లేకుండా ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ పాల డెయిరీ ఆహార ఉత్పత్తులను ప్రజలకు తక్కువ ధరతో అందిస్తుందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ రంగ సంస్థ ద్వారా పాలు, నెయ్యి, పెరుగు, బాదం మిల్క్ ,పన్నీర్, ఐస్ క్రీములు, కోవా, వాటర్ బాటిల్,కీటెట్రా మిల్క్ ,తదితర ఉత్పత్తులను డెయిరీ నుండి ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. కల్తీ లేని ఆహార ఉత్పత్తులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు రామగిరి అఖిల్ రావు, ఆల్లి సుభాష్ యాదవ్, అల్లి మల్లికార్జున్ యాదవ్, డిప్యూటీ డైరెక్టర్ ప్రదీప్ విజయ డెయిరీ జిల్లా డిస్ట్రిబ్యూటర్ వి.రాజేంద్రప్రసాద్‌లు ఉన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు రైతు సమస్యలపై ధర్నా

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలో అన్ని గ్రామాలలో మార్కెట్ యార్డులో రైతుల యొక్క వరి ధాన్యం నెల రోజుల నుండి కుప్పలు కుప్పలుగా పేరుకపై ఉన్నప్పటికీ మార్కెట్లో ఉన్న ప్రభుత్వ యంత్రాంగం కొనుగోలు వేగవంతం చేయకుండా జాప్యం చేస్తూ మిల్లర్ల దగ్గర లారీ వెళ్ళినాక మీ ధాన్యంలో తరుగు ఉందని క్వింటాల్ కు 5 కేజీల చొప్పున కట్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలియజేస్తూ ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్, గొలుసుల సత్తయ్య, పులిపలుపుల వీరస్వామి,మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం, ఎండి ఆమీర్ జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం,బద్దుల రమేష్,ఎస్కే చాంద్,మందడి సాగర్ రెడ్డి, మాజీ సర్పంచులు రేఖ యాదయ్య, పిట్టె కృష్ణారెడ్డి, నాయకులు మెట్టు శ్రీనివాసరెడ్డి, బత్తుల వెంకన్న,కోనూరు ముత్తయ్య, బండ శ్రీనివాసరెడ్డి,గంగుల రాఘవరెడ్డి, బొల్లం సతీష్, బుర్ర శ్రీశైలం, నక్క నరేందర్, జెట్టి శివప్రసాద్, ముక్కామల నరేందర్, కోళ్ల కిషన్, నల్ల సైదులు, చిన్నపాక శ్రీనివాస్ ముక్కామల సత్తయ్య గుండు రమేష్, బత్తిని మహేష్, మద్యపురి పద్మయ్య బొడ్డుపల్లి రాజు, కన్నెబోయిన వెంకటేశం, రాస వెంకటేశ్వర్లు, కంచి నరసింహ, బొలుగుల కృష్ణ, ఆవుల శ్రీధర్, జాల అమరేందర్ రెడ్డి, కోనూరు లింగస్వామి, వంగాల యాదయ్య, వర్కల రమేష్, సింగం రోశయ్య, చొప్పరి లింగయ్య,గంగాదేవి జంగయ్య, గుండాల మ ల్లేశం, వర్కల మల్లేశం, తాడూరి జంగయ్య, ముక్కామల శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టువస్త్రాలు అందించిన పిల్లుట్ల రఘు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలోని అమరగాని సైదయ్యగౌడ్ కుమార్తె వివాహ వేడుకల్లో నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలు (పట్టు పంచ, పట్టు కండువా, పట్టు చీర, వెండి మెట్టెలు, పసుపు, కుంకుమ బొట్టు) లను బిఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్దలు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా జయరాం నాయక్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/త్రిపురారం:** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా ధనావత్ జయరాం నాయక్ సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతు శ్రేయస్సు కోసం పాలకవర్గం పనిచేస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సీఈఓ నరసయ్య,డైరెక్టర్లు మజ్జిగపు వెంకట్ రెడ్డి,గుడిపాటి సైదులు,పానుగోతు లక్మ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్‌గా నాగరత్నం రాజు బాధ్యతలు స్వీకరణ

### మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రైతుల సంక్షేమానికి కృషి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేస్తూ,రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి కృషి చేస్తానని పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట నాగరత్నం రాజు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నల్లగొండ గొల్లగూడ పీఏసీఎస్ చైర్మన్‌గా నాగరత్నం రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సేవ చేయడం ఎంతో అదృష్టమని, వారికి ఎలాంటి కష్టాలు ఎదురుకాకుండా మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి సహకారంతో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని పేర్కొన్నారు. సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తూ సొసైటీని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు శాయశక్తులా పనిచేస్తానని తెలిపారు. అనంతరం కార్యాలయ అధికారులు, సిబ్బంది, అభిమానులు చైర్మన్‌ను పూలమాలలు, బొకే, శాలువాతో సన్మానించి అభినందించారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలో రైతులు కల్లాల నుంచి ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నారని, లారీలకొరతను నివారించి రైతుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ డిమాండ్ చేశారు .మండల కమిటీ ఆధ్వర్యంలో ధాన్యం కేంద్రాలను పరిశీలించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలో వరి కోతలు మొదలు కాగా 25 రోజులగా తుర్కపల్లి మండలంలోని ఐకెపి పిఎసిఎస్ 14 కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టుకుని నిలువ చేసుకున్న రైతులు, కొన్ని కేంద్రాలలో కొనుగోలు ప్రారంభం కాక రోజుల తరబడి ఎదురుచూస్తున్నారని వెంటనే కొనుగోళ్ళు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 25 రోజుల నుండి రైతులు కల్లాల నుంచి ధాన్యం తెచ్చి కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నరని, లోడ్ అయిన లారీలను మిల్లు యజమానులు 24 గంటల్లోపు అన్ లోడింగ్ చేసే విధంగా మండల, జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఒకవైపు గన్ని బ్యాగుల కొరత ,తార్పాలిన్ కవర్లు లేక రైతులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు తలారి మాతయ్య, తూటి వెంకటేశం, ఆవుల కలమ్మ, రైతులు బోరెడ్డి రఘుపతి రెడ్డి, గుండెబోయిన బాలయ్య, ఆకుల బాలయ్య, బోయిని బాలయ్య, ఎడవెల్లి శ్రీను, గుండెబోయిన కావ్య, రామచంద్రం, పాల్గొన్నారు.

## డ్రైనేజీ కోసం సిసిరోడ్డు తవ్వి వదిలేశారు



### పట్టించుకోని పాలకవర్గం, అధికారులు

**ప్రజాపక్షం/మునగాల :** మండల పరిధిలోని తాడ్వా యి గ్రామంలో ఇటీవల కాలంలో డ్రైనేజీని కలిపేం దుకు గ్రామ పంచాయతీ అధికారులు సిసిరోడ్డును మధ్యలో తవ్వి వదిలేయడంతో ఆ సీసీరోడ్డు పక్కన ఉన్న రహదారి మొత్తం బురదమయంగా మారిందని, పలు వీధులలో డ్రైనేజీ కాలువలో చెత్త, చెదారం పేరు కుపోయి దుర్వాసన వెదజల్లడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పేర్కొన్నారు. దోమలు వ్యాప్తి ఎక్కువైందని ఫలితంగా ప్రజలు అనారోగ్యానికి గురయ్యేప్రమాదం ఉందని, గ్రామ పంచాయతీ పాల కవర్గం గాని, అధికారులు పట్టించుకున్న పాపన పోలే దన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి సిసిరోడ్డు తవ్విన ప్రదేశంలో డ్రైనేజీ నిర్మించి దానిపై కప్పు వేయాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా బిల్యానాయక్, కిషన్‌నాయక్‌ల జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/దేవరకొండ :** బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, నేనావత్ కిషన్‌నాయక్‌ల జన్మ దిన వేడుకలు సోమవారం దేవరకొండ పట్టణంలోని వయోవృద్ధుల ఆశ్రమంలో బిఆర్‌ఎస్ యువ నాయ కుడు నేనావత్ నాగార్జున్‌నాయక్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈసందర్భంగా వయో వృద్ధుల ఆశ్రమంలో కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేసి, భోజనం ఏర్పాట్లు చేశారు. ఈకార్యక్రమంలో నేనావత్ నాగార్జుననాయక్, నర్సింహా, లక్ష్మణ్, యాదగిరి, గోవర్ధన్, ఖాజా, నగేష్, రమేష్, సంతోష్, హతీరాం, నిరంజన్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## నేల ఆరోగ్య పరిరక్షణకు సమతుల ఎరువులు వినియోగించాలి

**ప్రజాపక్షం/డిండి :** నేల ఆరోగ్య పరిరక్షణకు సమ తుల ఎరువుల వినియోగించాలని మండల వ్యవసాయ అధికారి రెహానా రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని డిండి రైతు వేదికలో తెలంగాణ ప్రభు త్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజు ల కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతు లకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. నేల ఆరోగ్య పరిరక్షణ సమతుల ఎరువుల వినియోగంతో పాటు సహజ వ్యవసాయ పద్ధతులు వినియోగించా లని, నాణ్యమైన విత్తనాల వినియోగంపై శాస్త్రీయ విధా నాలను అవగాహన కల్పించారు. రైతు లు పాల్గొని తమ సందేశాలను నివృత్తి చేసుకున్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు భూసార ఆరోగ్య కార్డుల పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నల్లగంతుల రవి, పాల్గొన్నారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ రెవెన్యూ డివి జన్ దేవరకొండ రాజస్వ మండలాధికారి కార్యాల యంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో భాగంగా సోమ వారం ప్రజలు ఆర్డీవో రమణారెడ్డికి తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు పెట్టుకున్నారు. 25 అర్జీలు రాగాఅర్జీలను ప్రజావాణి ఆన్‌లైన్ ద్వారా ఆయా శాఖ లకు సంబంధించిన అధికారులకు సమాచారం అం దించి అర్జీలపై సత్వరముగా పరిష్కరించాలని ఆర్డీవో రమణారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో సంబం ధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే

### డిఎస్‌పి ప్రసన్న కుమార్



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** మన భద్రత మన రక్షణ మన చేతుల్లోనే ఉందని సూర్యాపేట డివిజన్ డిఎస్‌పి ప్రసన్న కుమార్ అన్నారు. సోమవారం పట్ట ణంలోని గోల్డ్‌షాప్ అసోసియేషన్ సభ్యులతో సమా వేశం నిర్వహించి వారికి భద్రతా అంశాలపట్ల అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వ్యాపార నిర్వహణకు పటిష్ట రక్షణ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రోజు రోజుకు పెరుగు తున్న ధరల దృష్ట్యా భద్రత పటిష్టంగా ఉండేటట్లు చూడాలన్నారు. కరీంనగర్ పట్టణంలో పట్టపగలు బంగారం దుకాణం జరిగిన దోపిడి ఘటనను వారికి వివరించారు. బంగారు దుకాణాల్లో అత్యాధునిక మైన సిసిటివి కెమెరాలు, అలారం సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. విలువైన ఆభరణాలు సేఫ్ లాక ర్లలో ఉంచాలని సేఫ్ లాకర్ లేనట్లయితే వస్తువులు రాత్రిపూట దుకాణంలో ఉంచకూడదని హెచ్చరిం చారు. ప్రజలకు, వ్యాపారులకు భద్రత కల్పించ డంలో పోలీసు శాఖ అనునిత్యం కృషి చేస్తుందని, స్వీయ రక్షణ చర్యలు సైతం యజమానులు పాటిం చాలని కోరారు. వాచ్మెన్ ఏర్పాటు చేసుకోవాలని, దుకాణంలో బంగారం వస్తువులను ప్రదర్శించే సమ యంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిల్డింగ్ నిర్మా ణంలో పూర్తిస్థాయిలో కాంక్రీట్ ఉపయోగించాలని సూచించారు. రాత్రి సమయంలో 24 గంటలు పోలీసు బీట్ సిస్టమ్ పెంచడం జరిగిందన్నారు. అను కోని సంఘటనలు జరిగి బాధపడే దానికంటే ముంద స్తుగానే రక్షణపరమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకట్, గోల్డ్‌షాపు యజమానులు, గోల్డ్‌షాపు సంఘం ప్రతిని ధులు అంతటి విజయ్, రాములు పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** రసాయన ఎరువుల వాడకం తగ్గించి రైతులు సేంద్రీయ సాగు విధానంలో పంటలు పండించాలని మండల వ్యవసాయ అధి కారి బి. అనిల్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతుల వేదికలో రైతు వారో త్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భూసారాన్ని పెంచేం దుకు పచ్చిరొట్ట ఎరువులైన జనుము, జీలుగ, పిల్లిపె సర వంటివి వాడాలని సూచించారు. ఇవి అందుబా టులో లేని పక్షంలో పెసర, మినుములు, బొబ్బర్లు, ఉలవలు, అలసంద విత్తనాలను చల్లుకుని 45 రోజుల వ్యవధిలో (పూత దశలో) భూమిలోనే కలియ బెట్టి దున్నడం వల్ల భూమికి అవసరమైన స్థూల, సూక్ష్మ మూలకాలతోపాటు సేంద్రీయ కర్బనం పుష్కలంగా అందుతుందని వివరించారు. పెట్టుబడి తగ్గించుకునే దిశగా రైతులు నానో యూరియా, నానో డిఏపి, నానో పోటాష్ వాడాలని ఆయన కోరారు. అలాగే మట్టి నమూనాల సేకరణ, వరిలో మేలైన విత్తన రకాలు, వ్యవసాయ యాంత్రీకరణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో మండల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికా రులు శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో రైతు వారోత్సవాలు



**ప్రజాపక్షం/చింతలపాలెం :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రణాళికలో భాగంగా చింతల పాలెం మండలం నందు గల మూడు (03) రైతు వేదికలలో (చింతలపాలెం, చింత్రియాల, దొండ పాడు) రైతు వారోత్సవాలు సోమవారం నిర్వహిం చారు. రైతు వారోత్సవాలలో భాగంగా రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమతుల ఎరువుల వినియోగం, సహజ వ్యవసాయం, నాణ్యమైన విత్తనాల విని యోగం మొదలగు అంశాలపై వ్యవసాయ అధికా రులు అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా కొందరు రైతులకు (15) భూసార పరీక్షా పత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో మండల వ్యవసాయ అధికారి శశాంక్, వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, భవన్, దుర్గ భవాని, ప్రజాప్రతినిధులు సకి నాల తిరుపతి రావు యాదవ్, గుగులోతు శ్రీను, భూక్యా రవి, చీమల శంభిరెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మల్లెల వెంకట్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నేరేడుచర్లలో బిజెపి శ్రేణుల సంబురాలు



**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలి తాలలో భాగంగా మూడు రాష్ట్రాల్లో బిజేపి పార్టీ అధి కారం సాధించిన సందర్భంగా సోమవారం నేరేడు చర్ల పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు సంబురాలు నిర్వ హించారు. ఈసందర్భంగా పట్టణంలోని కూడలి వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి, మిఠాయిలు పంచిపెట్టుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మా ట్లాడుతూ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి పెరుగు తున్న ప్రజాభిమానానికి నిదర్శనమని అన్నారు. ప్రధాని మోడి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** గంగమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కోడిపుంజులగూడెం గ్రామంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమా నికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులే గ్రామానికి శ్రీరామరక్ష అని అన్నారు. అనంతరం మహిళలు గంగమ్మ తల్లికి బోనాల సమ ర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో ప్రజాప్రతినిధులు, యాదవ్ కులస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం

**ప్రజాపక్షం/తిప్పర్తి :** ప్రజాపాలప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవం కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంటల్లో ఎరువులు అధిక దిగుబడులు సాధించడానికి మోతాదుకు మించి వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని.పర్యావరణ సమ స్యలు కూడా తలెత్తాయని అన్నారు.తిప్పర్తి మండల వ్యవసాయ అధికారి సన్నీ రాజు మాట్లాడుతూ భూసార పరీక్షలు. దాని ఉప యోగాలు.నానో యూరియా ఉపయోగించే విధానం. ఉపయో గాలు వరి.వత్తిలో మేలైన విత్తనం రకాలు ఎంపిక వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తిప్పర్తి సర్పంచ్ బద్దం రజిత సుధీర్,పాశం సంపత్ రెడ్డి,ఏఈఓ సంతోషి,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా కఠిన నిరోధానికి చర్యలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** జిల్లాలో మతపరమైన భావోద్వేగా లను రెచ్చగొట్టి శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని డిఎస్‌పి కే.శివరాం రెడ్డి స్పష్టం చేశారు. పశువుల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.సోమ వారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నల్లగొండ,దేవరకొండ,మిర్యా లగూడ సబ్ డివిజన్ల పరిధిలో జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు బజ రంగ్ దళ్,గోసంరక్షణ సమితి,బీజేపీ యువమోర్చా సభ్యులకు పశు వుల అక్రమ రవాణా నిరోధంపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగాశివరాం రెడ్డి చట్టపరమైన నిబంధనలు,తీసు కోవాల్సిన జాగ్రత్తలు,పోలీస్ శాఖ చేపడుతున్న చర్యల గురించి వివరించారు.అక్రమంగా పశువులను తరలించే వ్యక్తులపై చట్టపర మైన కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి రాజీ ఉండదని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక చెక్ పోస్టులు ఏర్పాటుచేసి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ అనుమానాస్పద వాహనాలపై నిఘా ఉంచుతున్నామని చెప్పారు. అలాగే చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వ్యక్తులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే అసాంఘిక శక్తులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడానికి వెనుకాడ మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డిఎస్‌పి శ్రీని వాస్ రావు,టూ టౌన్ సీఐ రాఘవరావు,వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు సైదులు,సైదా బాబు తదితరులు పాల్గొన్నారు.

## సొంతింటి నిర్మాణంతో పేదోడి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**ప్రజాపక్షం/చండూరు :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదోడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతోసొంత ఇట్టి కళ నేరవేర్చి వారికి అండగా ఉంటుందని చండూరు మున్సిపా లిటీ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు కు చెందిన చనగాని రమేష్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని సోమ వారం ఇంటి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు , వైస్ చైర్మన్ భూతరాజు దశరథ , కౌన్సి లర్లు బుషిపాక వాసు, కోడి సుష్మావెంకన్న, కటకం రమేష్ , కో ఆప్షన్ సభ్యులు కలెట్ల చంద్రకళ మారయ్య , షేక్ ఖలీల్ , మొగు దాల సత్తమ్మ , వార్డు ఆఫీసర్లు శ్రీరాములు , ఎ.జగన్ , సాయిరాం , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతు పక్షపాతి ప్రభుత్వం

**ప్రజాపక్షం/చండూరు :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్ర మంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రైతు వారోత్సవ కార్య క్రమం నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమ వారం చండూరు మండలంలోని బంగారిగడ్డ , పుల్లెంల , కస్తాల , తిమ్మారెడ్డి గూడెం, గుండ్రపల్లి , శిర్ధపల్లి రైతు వేదికల్లో రైతు వారో త్సల కార్యక్రమం నిర్వహించారు. రైతులకు సాయిల్ కార్డ్స్ ను పంపిణీ చేశారు. రైతులకు వివిధ పథకాల గురించి తెలియజేస్తూ వానాకాలం సాగుకు అనుకూలమైన పంట రకాల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్రిక , సర్పంచ్‌లు బోయపల్లి సునీత శ్రీనివాసులు , రావుల రజిత రవి, ముక్కాంల వెంకన్న, లేదన్న సత్యనారాయణ, ఏఈఓలు అనూష బార్గవి , రైతులు తదిత రులు పాల్గొన్నారు.

# భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ యొక్క సాధారణ సమావేశం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పురపాలక సంఘ కార్యాలయములో స్థానిక పురపాలక సంఘ కార్యాలయము కౌన్సిల్ హాలులో చైర్పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి అధ్యక్షతన వైస్ చైర్పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల, మున్సిపల్ కమీషనర్ చంద్రప్రకాష్ రెడ్డి ఆ ధ్వర్యములో కౌన్సిల్ యొక్క సాధారణ సమావేశము నిర్వహించడం చారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఏజెండా అంశాలలో పొందుపర్చిన మొత్తం 25 అంశములు చర్చించి అన్ని అంశములను ఆమోదించినట్లు చెప్పారు. ఇ అంశాలలో 202627 ఆర్థిక సంకు సంబంధించిన వివిధ నిర్వహణ పరమైన పనులు గౌరవ కౌన్సిల్ గౌరవ వేతనము, కార్యాలయ ఉద్యోగులు, నీటి సరఫరా, పారిశుద్ధ్య కార్మికుల యొక్క జీతభత్యములు చెల్లించుట, నీటి సరఫరా నిర్వహణ పనులు అనగా మోటర్లు, పంపు సెట్లు, పవర్ బోర్డు కొనుగోలు మరమ్మత్తులు, పురపాలక సంఘ వాహనముల మరమ్మత్తుల గురించి తెలియజేశారు. అలాగే హెచ్.యం.డబ్ల్యు.ఎస్. వారికి నీటి బిల్లు చెల్లింపు, వీధి దీపాలు, నీటి సరఫరా, కార్యాలయ విద్యుత్ చార్జీల చెల్లింపు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద గ్రీన్ ఫెన్సింగ్ /చైన్ లింక్ ఫెన్సింగ్ ల్యాండ్ స్కేపింగ్ చేయుట, సాంకేతిక సేవల నిర్వహణ రుసుము, రోడ్ల మరమ్మత్తులు, వివిధ అభివృద్ధి మరియు నిర్వహణ పనులు చేపట్టుట, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్, వేతనము, ఐడి



ఎస్ఎంటి షాపులు, కురగాయల షాపులు, గంజ్ మీట్ మార్కెట్ షాపులు, ఆబాది మీట్ మార్కెట్లలో గల వివిధ షాపులకు బహిరంగ వేలము నిర్వహించుటకు ప్రణాళికలు తెలియజేయాలన్నారు. పారిశుద్ధ్య వాహనములకు డిజిల్/పెట్రోల్ నిర్వహణ కొరకు, అనాధ శవాల దహన సంస్కారాల నిర్వహణ కొరకు, పారిశుద్ధ్య నిర్వహణ నిమిత్తం బ్లీచింగ్ పౌడర్, సున్నం, ఫినాయిల్, ఫ్లోర్ క్లీనింగ్, టాయిలెట్ క్లీనింగ్, మలాథియన్ ఆయిల్, పారిశుద్ధ్య వాహనములకు భీమా నిర్వహణ వంటి అంశము చర్చించి మొత్తం 25 అంశములలో 15 అంశములు ఆమోదించి, ఒక్క అంశమును పాక్షికంగా ఆమోదించినట్లు చెప్పారు. ఇంకొక అంశములో బడ్జెట్టు సవరించి ఆమోదించడం జరిగింది. మిగిలిన 8 అంశములను వాయిదా వేశారు. ఈ కార్యక్రమములో గౌరవ వార్డు సభ్యులు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘన సన్మానం



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** పదవ తరగతి ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూర్ లో చదువుతూ మండల ప్రథమ స్థానంలో నిలిచిన దిగోజు విష్ణు ప్రసాద్,ద్వితీయ స్థానంలో నిలిచిన యాస సుధాకర్ లను ముటకొండూరు గురుకుల పాఠశాలలో చదువుతూ 577 మార్కులు సాధించిన రంగ సింధూర కు శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్షులు మజ్జిగ నరేశ్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మాజీ అధ్యక్షులు కోరే మల్లేష్, ఉపాధ్యక్షులు మోలుగూరి రాజు, రంగ శ్రీను, దిగోజు రామకృష్ణ, యువజన మండలి సభ్యులు దిగోజు శ్రీనివాస చారి, ఎండీ అజీమ్, రాగటి సత్యనారాయణ, మజ్జిగ వెంకన్న, మురారిశెట్టి సందీప్, మజ్జిగ శ్రీశైలం, నాతి రాము, లోడి రవి, చెరుకు నవీన్, యాస శ్రీకాంత్, ఎలగందుల గణేష్, లోడి నిఖిల్, లోడి మధు, పంజాల వివేకానంద, నాతి వినయ్, జెట్ట కిరణ్, లోడి మహేష్, మాద మహేష్, నాతి నవీన్, చేపూరి సాయి, మల్ల సాయి, మల్ల బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో బాణసంచ పేల్చి సంబరాలు



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూర్ మండల కేంద్రంలో పశ్చిమబెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికలలో ఘన విజయం సాధించి నందుకు మండల కేంద్రంలో ఘనంగా బాణా సంచ కాల్చి విజయోత్సవాలు జరిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న క్రమంలో మూడు రాష్ట్రాలు భా రతీయ జనతా పార్టీ విజయ కేతనం ఎగరవేస్తూ డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడి రాష్ట్రాలు భారత దేశం అభివృద్ధి చెందుతుందని, రాబోయే రోజులలో తెలంగాణలో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని మండల జిల్లా నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎల్లంల శ్రీధర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు చిర్ర రవీందర్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పాండు రంగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మల్ల అశోక్, మండల కోశాధికారి సుల్తాన్ మహేందర్, మాజీ కోశాధికారి బాల్ల నరసింహ, బూత్ అధ్యక్షులు రేగు నాగరాజు, పీసరి వెంకటరెడ్డి, భూమండ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి తరుగుడు, తాలు పేరుతో రైతులను దోపిడీ చేయవద్దని, జిల్లా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి రైతుల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిపురం గ్రామంలో గ్రామ సిపిఎం నాయకులతో కలి సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో దాన్యం పోసి నెల రోజులు గడుస్తున్నా, అకాల వర్షాలు రైతుల్ని ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వేగవంతం చేయక పోవడంతో తీవ్రమైన ఇబ్బంది రైతాంగం ఎదుర్కొంటుందని వాపోయారు. ఆర్థిక భారం మోస్తూ వడ్లు పట్టినా కూడా తాలు పేరుతో కోతలు విధించడంతో కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి నెలకొన్నదని 6 వేలం కష్టపడిన రైతుకు చివరికి కన్నీళ్లు మిగులుతున్నాయని ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మార్కెట్లలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్య తీసుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత పెరగడంతో కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని, గన్ని బ్యాగులు లారీల కొరత లేకుండా చూడాలని, 26 కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు సమస్యలు పరిష్కరించకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు బల్గురి అంజయ్య, శాఖ కార్యదర్శి అంబటి మల్లారెడ్డి, కూనూరు వెంకటేశం, దాడి మల్లారెడ్డి, అంబటి సురేందర్ రెడ్డి, బైరెడ్డి మల్లారెడ్డి, కట్ట లక్ష్మారెడ్డి, కట్ల భాస్కర్ రెడ్డి, కట్ల నరసింహారెడ్డి, కనుకుంట్ల జన్నారెడ్డి, కంకల సైదులు, మోటి రమేష్, కూనూరు మల్లేశం పాల్గొన్నారు.



## కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసిన నాయకులు సస్పెండ్ చేయాలని వినతి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ప్రత్యర్థుల పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న 8 మంది కీలక నాయకులను సస్పెండ్ చేయాలని పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జి.భూషణ్ గౌడ్, కార్యవర్గం సోమవారం తీర్మానం చేసి ఎమ్మెల్యే జిల్లా మండల పార్టీ కార్యవర్గానికి వినతి పత్రాన్ని సమర్పించారు. గతంలో జరిగిన ఎన్నికలలో సొంత పార్టీ అభ్యర్థులకు గెలుపు కోసం కాకుండా విశ్వసనీయ సమాచారం అందజేస్తూ ఓటమికి గట్టి ప్రయత్నాలు చేశారని అయినవారి పాచికలు పారలేదని వారు ఇలాగే పార్టీలో కొనసాగితే తీవ్ర నష్టం జరుగుతుందని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదే అంశాన్ని ఎమ్మెల్యే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మండల పార్టీ అధ్యక్షులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. పార్టీని ధిక్కరించి ఎవరు పనిచేసిన సభ్యత్వాలను రద్దు చేయాలని కోరారు. రానున్న ఎంపిటీసీ జెడ్పిటిసి ఎన్నికలలో గెలుపు సాధ్యం కావాలంటే ఇలాంటి కలుపు మొక్కలను ఏరివేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్ చారి, లింగాల సురేష్, అందెల రాజు, ఆకుల దినేష్, దోసపాటి నరసింహా, కొమ్మన రమేష్, గడ్డం శివ సాయి, ఎండీ సాబేర్ ఖానలను సస్పెండ్ చేయాలనే వారిలో ముఖ్యులు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగాల మల్లేష్, కాగు అంజయ్య, అందెల శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఆలేరు :** ఆలేరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్టును సిపిఎం ఆలేరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ఆలేరు మార్కెట్లో గత 15 రోజులకు పైగా వడ్లు పోసినప్పటికీ ఇప్పటివరకు కాంటా కాలేదని నిన్నటి వరకు భారదాన కొరత వల్ల రైతులు ఎదురుచూశారని ఇప్పుడు లారీల సమస్య వల్ల అంతంత మాత్రమే వడ్లు కొనుగోలు చేస్తున్నారని ఆయన అన్నారు. మార్కెట్లో వచ్చిన వడ్లు తూకం అయి మిల్లుకు పోకుండా మార్కెట్లోనే ఉండడం వలన అనేక మంది రైతులు రోజు వచ్చి స్థలం లేకపోవడం వలన తమ కల్లాల లోనే వడ్లు పోసుకొని ఎదురుచూస్తున్నారని మార్కెట్లో స్థలం లేకుండా పోవడం వలన ఇక్కడికి తీసుకురాగా కల్లాలలోనే వడ్లు పోసి ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అనుకోకుండా వర్షం పడి రైతులు ఆరుగాలంకష్టపడ్డ శ్రమ వరద నీటి పాలు అవుతుందని దిన దిన గండంగా కాలం గడుపుతున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో గట్టి వర్షం వస్తే మార్కెట్ కు వచ్చిన వరి ఇక్కడే మొల్కెత్తే పరిస్థితి ఉందని వెంటనే స్థానిక ఎమ్మెల్యే స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి ఆలేరు మార్కెట్ యార్డ్ కు సరిపోను సీసీ నిర్పాటు చేసి రైతుల శ్రమను ధాన్యాన్ని కాపాడాలని అన్నారు. రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్ గౌడ్, పూల మహేందర్, బి పాపిరెడ్డి, లక్కాకుల రమేష్, గాదరి రాములు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై అవగాహన, సమీక్ష సమావేశం

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండల కేంద్రంలోని రైతువేదికలో ఉపాధి హామీ పథకం పనులపై మండల ప్రత్యేక అధికారి మోతీలాల్ అధ్యక్షతన అవగాహన, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు, అవగాహన కల్పిస్తూ గ్రామాల్లో ఎండాకాలంలో వ్యవసాయ పనులు లేని సందర్భంలో ఎక్కువ మంది ఉపాధి పనికి హాజరయ్యేలా ప్రోత్సహించాలని, గ్రామానికి అవసరమయిన పనులు గుర్తించి తీర్మానాలు పంపించాలని సూచించారు. ఎక్కువ మంది కూలీలు హాజరు అయ్యి పనిచేయడానికి 40 మందికి ఒక మేట్ ను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో ఎండాకాలం చెట్లకు నీరు అందించాలని సూచించారు. గ్రామాల్లో 100 రోజుల నుండి 200వందల కూలీలు హాజరయ్యేలా చూడాలని, పని ప్రదేశంలో కూలీలకు వసతులుఏర్పాటు చేయలని, టెంటు, మంచి నీళ్ళు, ఓ ఆర్ ఎస్, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఇందిరమ్మ గృహాలకు టాయిలెట్స్ నిర్మాణం, ఇంటింటికి ఇంకుడుగుంతల నిర్మాణం చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతారెడ్డి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, ఏపీవో ఎర్ర నారాయణ, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కో- ఆప్షన్ సభ్యుడిగా సయ్యద్ ఎజాస్

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుడిగా సయ్యద్ ఎజాస్ ఎన్నికయ్యాడు. సోమవారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఏకగ్రీవంగా ముస్లిం మైనారిటీ నామినేటెడ్ పోస్ట్ ద్వారా ఎన్నికయ్యాడు. పోచంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కీలక కార్యకర్తగా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అభిమానిగా అభ్యర్థుల గెలుపు కోసం కీలకంగా పనిచేస్తున్నాడు. ఇంటర్ చదువుతున్న నాటి నుండి కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ పార్టీ కార్యక్రమాలు చురుకుగా పాల్గొంటూ 13 ఏళ్లుగా ప్రత్యర్థులకు సవాళ్లు విసిరుతో యువ నాయకునిగా ఎదిగాడు. కరుడు గట్టిన చేతి గుర్తు పార్టీ యువసేన విశ్వాసమున్న వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నాడు. సంస్థాగతంగా క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా పనిచేసిన తనకు సరైన సమయంలో తగిన ప్రాధాన్యత ఇస్తూ కో ఆప్షన్ మెంబర్ గా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు జిల్లా మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులకు నూతనంగా ఎంపికైన కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ ఎజాస్ ధన్యవాదాలు తెలిపారు.

## సేంద్రియ ఎరువులు వాడకం వల్ల అధిక దిగుబడులు

**ప్రజాపక్షం/బీబీనగర్ :**రైతులు సేంద్రియ ఎరువులు వాడకంతోనే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ అధికారి పద్మప్రియ అన్నారు. ప్రజా పాలనలో ప్రగతి ప్రణాళిక రైతు వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని పడమటి సోమవారం, బీబీనగర్, రాయరావుపేట, బ్రాహ్మణపల్లి రైతు వేదికల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు ఎరువుల నియంత్రణ పాటిస్తూ పకృతి వ్యవసాయం దిశగా అడుగులు వేయాలని ప్రతి ఒక్కరూ భూసార పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు బద్దం భిక్షపతి, బుర్ర రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు ఆరోగ్య భద్రత

**ప్రజాపక్షం/యాదాద్రి కలెక్టరేట్ :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామంలో చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమును సర్పంచ్ గౌరవ పల్లె సంతోష్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియన్, ఆర్థో మరియు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపులో 99 మంది చేనేత కార్మికులకు చికిత్స అందించారు. 17 మందిని తదుపరి చికిత్స కొరకు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ భువనగిరికి రెఫర్ చేశారు. ఈ శిబిరమును జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కిరణ్ ఆర్థోపెడిక్, డాక్టర్ నబీలా ఆప్తమాలజిస్ట్, సూపర్వైజర్ విజయలక్ష్మి, చైతన్య, మానస,ఉషారాణి హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కవిత, టిబి సూపర్ వైజర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవతా దృక్పథం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామంలో పింఛన్ల కోసం గ్రామపంచాయతీ వద్దకి వచ్చే వారికి మండే ఎండ నుండి దాహార్తి తీర్చడానికి పింఛన్లు ఇవ్వడం ప్రారంభం చేసిన రోజు నుండి పింఛన్లు ఇవ్వడం ముగిసేవరకు రోజు చల్లని త్రాగు నీరుని ఉదయం నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంచి వృద్ధులదాహం తీర్చుతు మానవత్వం చాటుతున్న సర్పంచ్ గర్దాస్ విక్రమ్ ను గ్రామంలోని పెన్షన్ దారులందరూ దీవెనలతో అభినందించారు.

## కలెక్టర్‌కు రైతు సంఘాల వినతి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** ఖమ్మం జిల్లాలో మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న, ధాన్యం రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆరోపించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టడంలో పూర్తిగా వైఫల్యం చెందారని దీనితో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు జరగడం లేదని, ఎగుమతులకు అవకాశం లేకుండా పోతుందన్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి సాగు చేసిన రైతులకు ఇప్పుడు కన్నీళ్లు, కష్టాలే మిగులుతున్నాయని రైతు సంఘాల ప్రతినిధులు తెలిపారు. ప్రకృతి సైతం రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని వర్షాలకు రైతులు పండించిన ఉత్పత్తులు తడిసిపోతున్నాయని వెంటనే చర్యలు తీసుకుని ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో సత్వర చర్యలు తీసుకునేవిధంగా తగు చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, వివిధ సంఘాల నేతలు మిడికంటి వెంకటరెడ్డి, నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో పుచ్చకాయల సుధాకర్, ఆవుల వెంకటేశ్వర్లు, పాశం అప్పారావు, ఎస్‌కె ఖాసీంసాహెబ్, ఎస్‌కె మీరాసాహెబ్, వై. ప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ భారత్ అభియాన్2.0

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఏదులాపురంమున్సిపాలిటీపరిధిలోని 31వవార్డులో గల ఏదులాపురం సబ్‌సెంటర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్2.0 కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 32వ వార్డు సిపిఐ కౌన్సిలర్ మామిండ్ల శ్రీనాథ్‌రెడ్డి, 31వ వార్డు సిపిఎం కౌన్సిలర్లు ఊరడి హైమావతి, మున్సిపాలిటీ సీపీఎం కార్యదర్శి ఊరడి సుదర్శన్‌రెడ్డి, జిల్లా క్షయ నివారణ అధికారులు, సబ్‌సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రోడ్డుపై ధర్నా



**ప్రజాపక్షం/రామన్నపేట :** మార్కెట్లలో ధాన్యం పోసి నెల రోజులు దాటిన ధాన్యం కొనుగోలు చేయట్లేదని రామన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ వద్ద హైవేపై పెద్ద ఎత్తున రైతులు ధర్నా,రాస్తారోకో నిర్వహించారు.రైతులు ధర్నా చేస్తున్న క్రమంలో పోలీసులకు రైతులకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ విషయంపై ఎమ్మార్వో వచ్చి ఎలాంటి భరోసా ఇవ్వకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూ మార్కెట్లలో ధాన్యం పోసి నెల రోజులు గడుస్తున్న కొనకపోవడంతో వర్షాలతో ధాన్యం తడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటని,ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, హమాలి వాళ్లను, లారీలను పెద్ద మొత్తంలో అందుబాటులో ఉంచాలని రైస్ మిల్లుల దోపిడిని అరికట్టాలని, క్వింటాలుకు ఐదారు కేజీలు కట్ చేస్తున్న రైస్ మిల్లులను సీజ్ చేయాలని, కాంటా వేసిన 24 గంటల్లో రైతుల అకౌంట్లలో డబ్బులు వేయాలని,అవినీతికి పాల్పడుతున్న అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని, ఈ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పి రైతులను అరిగోసలు పెడుతుందని, అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పి దాన్ని ఊసే లేదని, రైతు బంధుకు మంగళం పలికి, రైతు కూలీల మాటే లేదని,రైతే రాజు చేస్తామని చెప్పి రైతులపైనే రాజకీయం చేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్తాం అన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, పిట్ట కృష్ణారెడ్డి, ముద్రబోయిన శ్రీశైలం, గుండాల మల్లేష్,భూర్ర సైదులు, కొమ్మనబోయిన ఆదినారాయణ, పిట్ట చలపతి రెడ్డి, నడిగోటి మారయ్య, తరాల నరసింహ, పెట్టా నరసింహారెడ్డి, సాగర్ల శ్రీశైలం, కన్నబోయిన శేఖర్, చింతకాయల నరేష్, నరేందర్ రెడ్డి, వేముల లింగస్వామి, వేముల వెంకన్న, గుండు రమేష్, కన్నెబోయిన వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** భూసార పరీక్షల ద్వారా నేల స్వభావం తెలుసుకుని దానికి అనుగుణంగా పంటల సాగు, ఎరువుల వాడకం చేపట్టవచ్చునని మండల వ్యవసాయ అధికారి కర్నాటి ఉమామహేశ్వరరెడ్డి తెలిపారు. సోమవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రఘునాథపాలెం మండల పరిధిలోని అన్ని రైతు వేదికల్లో రైతు వారోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి మాట్లాడుతూ మట్టి నమూనాలను పరీక్షించి భూసారం తెలుసుకుంటే దాని వల్ల నేల స్వభావం ఏ పంటలు సాగు చేయవచ్చు, ఎంత రసాయనాలు, ఎరువులు వాడవచ్చునో తెలుస్తుందన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్నటువంటి సన్నవడ్ల రకాల గురించి రైతులకు వివరించారు. సేంద్రియ వ్యవసాయాన్ని పాటించాలని తెలిపారు. అధిక మోతాదులో ఎరువుల వాడకాన్ని తగ్గించాలన్నారు. పంటల మార్పిడి విధానాన్ని రైతులు అవలంభించాలని ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని పలువురు రైతులకు భూసార కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, పలు గ్రామాల సర్పంచ్‌లు, సొసైటీ మాజీ ఛైర్మన్ తాతా రఘురాం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పట్టణానికి గ్రామ పాలన అధికారులను పెంచాలి



కౌన్సిలర్ జాలిగం విగ్నేష్..

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి పట్టణానికి గ్రామ పాలన అధికారులను పెంచాలని కౌన్సిలర్ జాలిగం విగ్నేష్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వెంకా రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో జనాభా ప్రకారం నలుగురు గ్రామ పాలన అధికారులు ఉండాల్సి ఉండగా కేవలం ఒక్కరు మాత్రమే ఉండడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడుతుందని తెలిపారు. ఇప్పుడు కొత్త విద్యా సంవత్సరం మొదలవుతున్నందున విద్యార్థులకు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్, రెసిడెన్షియల్ ఇతర సర్టిఫికెట్ల కొరకు ఎక్కువ మంది రావడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనికి అడిషనల్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ వె ంట ప్రజా సంఘాల నాయకులు కూతాడి సురేష్ పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పిలాయిపల్లి గ్రామ శివారులో 268 సర్వే నెంబర్లు గల 494 ఎకరాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసే ఎకో టౌన్ పేరుతో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలనీ కోరుతూ సోమవారం ఆ గ్రామ సర్పంచ్ వార్డు సభ్యులు కేవసర సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్ పెరుమాళ్ళ మహాలక్ష్మి దానయ్య, వార్డు స భ్యులు తోట శ్రీనివాసులు, బంధారపు లక్ష్మయ్య, శివ శంకర్, అలేఖ్య, గోవర్ధన్, పద్మ, శిరీష, నవనీత, శ్రీలత, శ్రీహరి, బాలస్వామి, శ్రీనివాస్, ప్రగతి రెడ్డిలు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు వారోత్సవాలు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని మల్యాల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రణాళికలో భాగంగా సోమవారం రైతు వేదికలో రైతు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ సహాయక సంచాలకులు శాంతి నిర్మల ఏవో దీప్తి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేల యొక్క సంరక్షణ మట్టి నమూనాలు తీయడం గురించి రైతులకు అవగాహన కల్పించారు రైతులు నానో యూరియా యొక్క ఉపయోగాలు పకృతి వ్యవసాయం ఫార్మా రిజిస్ట్రేషన్ మొబైల్ యూరియా అప్లేషన్ గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఏఈఓ రాజశేఖర్, మౌనిక, సీమ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**ప్రజాపక్షం/చింతకాని :** పాతర్లపాడు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో పంట కాలిపోయిన మొక్కజొన్న రైతులను తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎస్ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం పాతర్లపాడు గ్రామంలో ఏఐకేఎస్ చింతకాని మండల ప్రతినిధి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా ఏపూరి రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యంతోనే మొక్కజొన్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కొనుగోలు కేంద్రాల పేరుతో రైతులను దగా చేస్తున్నారన్నారు. బస్తాలు మొదలుకొని, కాటాలు, చివరకు లారీల వరకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.వేసవి కాలం కావడంతో అగ్నిప్రమాదాలు చోటుచేసుకుంటుంటే రైతులు రాత్రిళ్ళు సైతం కాటాలు వేసిన బస్తాలకు కావిలి కాయల్సివస్తుందన్నారు. కాటాలు వేసిన బస్తాలను గోడౌన్‌కు తరలించడానికి బస్తాకు రూ.40 నుంచి 50 వరకు డిమాండ్ చేస్తున్నారని దీంతో గత్యంతరం లేక రైతులు చెల్లిస్తున్నారని, పాతర్లపాడులో జరిగిన ప్రమాదంలో రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే అధికారులు పంట నష్టం వివరాలు ప్రభుత్వానికి పంపి నష్టపరిహారం అందేలా చూడాలన్నారు. తక్షణమే అధికారులు స్పందించి కాటాలు వేసిన మొక్కజొన్నను గోడౌన్‌కు తరలించాలని పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ ప్రమాదంలో గొర్రెలు కూడా అగ్నికి ఆహుతయ్యాయని గొర్రెల కాపరికి కూడా నష్టపరిహారం అందేలా చూడాలని లేని పక్షంలో రైతులు తరపున ఏఐకేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పావులూరి మల్లిఖార్జున్ రావు, ఏఐకేఎస్ మండల కార్యదర్శి పదిమల గడ్డం సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని సొసైటీకి తాళం

**ప్రజాపక్షం/చింతకాని :** మొక్కజొన్న రైతులపై దురుసుగా ప్రవర్తించిన చింతకాని సహకార సంఘం స్పెషల్ ఆఫీసర్ సందీప్ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ అన్నదాతలు చింతకాని సహకార సంఘం కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపిన సంఘటన చింతకానిలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే చింతకాని సహకార సంఘం పరిధిలో కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలు తరలించాలంటే బస్తాకు రూ.40 నుంచి 50 వరకు ఇవ్వాలని లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారని తాము కాటాలు వేసిన మొక్కజొన్న బస్తాలు తాము తమ ట్రాక్టర్ల ద్వారా ఖమ్మం మార్కెట్ యార్డ్ కు తరలిస్తామని రైతులు తక్‌పట్టీ ఇవ్వాలని సహకార సంఘం కార్యాలయానికి వచ్చి సిఈవోను అడగగా తమకు ఇంకా ఆదేశాలు రాలేదని పై అధికారులను సంప్రదించాలని చెప్పగా స్పెషల్ ఆఫీసర్ సందీప్‌కుమార్ ను రైతులు సంప్రదించగా బూతులు తిడుతూ మీకు పర్మిషన్ ఇవ్వమని దురుసుగా వ్యవహరించారని ఆగ్రహించిన రైతులు సహకార సంఘం కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుని రైతులతో మాట్లాడగా శాంతించలేదు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ బాబ్జీప్రసాద్ రైతులతో మాట్లాడి శాంతింప జే శా రు. విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళి రైతులకు ట్రాక్టర్‌లకు పర్మిషన్ వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చి కార్యాలయాన్ని తెరిపించారు.

## 80 కంపెనీల ద్వారా 3,200 ఉద్యోగ అవకాశాలు

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు మెగా జాబ్‌మేళాను నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఖమ్మం నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డా॥ పి.శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిరుద్యోగ యువతకు అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ జాబ్‌మేళాలో ఐటి, ఫార్మసీ, బ్యాంకింగ్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్ తదితర రంగాలకు చెందిన 80 కంపెనీలు పాల్గొని సుమారు 3,200లకు పైగా ఉద్యోగ అవకాశాలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ రోజు ఎంపికైన అభ్యర్థులకు మే 23న నియమాక పత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపా రు. మన లక్ష్యాలపై దృష్టి ఉంచుకుంటూనే ప్రస్తుతం లభిస్తున్న అ వకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉండకుండా ప్రారంభంలో వేతనం తక్కువగా ఉన్నప్పటికీ ఉద్యోగాన్ని స్వీకరించి అనుభవాన్ని సంపాదించుకోవాలన్నారు. ప్రైవేటు రంగంలో అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని నిరంతరం నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో టాస్క్ నిరుద్యోగ యువత పాల్గొన్నా రు.